అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 01, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :46 | పేజీలు :05

## తెలంగాణలో మరో దారుణం

- జర్మనీ యువతిపై కారు డ్రైవర్ లైంగికదాడి
- పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు

03

## బెట్టింగ్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

05





## సన్నాల సంబురం

- రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ షురూ..
- ఉమ్మ డి జిల్లాలో లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మె ల్యేలు
- ఉదయం నుంచే దుకాణాల వద్ద లబ్ధిదారుల బారులు
- సర్కార్ నిర్ణయంపై సర్వత్రా హర్షం..
- పలుచోట్ల ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

02

### రేషన్ కార్డుంటే చాలు అప్లై చేసుకోవచ్చు

'రాజీవ్ యువ వికాసం' నిబంధనల సడలింపు

03



## పరీక్షలు లేకుండానే పాస్..

### సన్నబియ్యం పథకానికి కొందరు అధికారుల తూట్లు

- నాణ్యత ప్రమాణాలు లేవని నిడికొండ గోదాంలో 20 ఏసీకేలు రిజెక్ట్
- ఏనుమాముల, వరంగల్ జిల్లాలోని ఇతర గోదాంలలో అవే సన్నబియ్యం యాక్సెప్ట్
- ఎలాంటి పరీక్షలు చేయకుండానే అనుమతులు
- భూపాలపల్లి, వరంగల్ సివిల్ సప్లై అధికారుల మాయాజాలం
- రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు చేరిన నాణ్యతలేని సన్నబియ్యం
- ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారుల విచారణ!
- పలు గ్రామాల్లో లబ్ధిదారుల అసంతృప్తి..

05


సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలన్న సర్కార్ సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారు కొందరు రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు. ఫలితంగా కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం చేరడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఓ జిల్లా అధికారులు రిజెక్ట్ చేసిన సన్న బియ్యాన్ని మరో జిల్లాకు చెందిన పౌర సరఫరాల సంస్థకు చెందిన గోదాంలో యాక్సెప్ట్ చేయడం విమర్శలకు తావిస్తోంది. భూపాలపల్లి జిల్లాతోపాటు వరంగల్ జిల్లాలో రైస్ మిల్లర్ల మాయాజాలానికి కొందరు పౌర సరఫరాలశాఖ అధికారుల చేతివాటం తోడవడంతో ఏకంగా 20 ఏసీకేల నాణ్యతలేని సన్న బియ్యం ఆయా జిల్లాల్లోని కార్డుదారులకు చేరడం కలకలంరేపుతోంది. ఈ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## మానుకోటలో దారుణ హత్య

- గొడ్డలితో నరికి చంపిన దుండగులు
- భజన తండా శివారులో ఘటన
- మృతుడు దంతాలపల్లిలో హెల్త్ సూపర్ వైజర్

03




## మున్సిపాలిటీలో ఇంటి దొంగలు !

- కార్యాలయంలోని దస్త్రాలు మాయం
- ఇప్పటికే ఇద్దరిపై శాఖాపరమైన చర్యలు
- మాజీ కౌన్సిలర్‌పై క్రిమినల్ కేసుకు రంగం సిద్ధం
- పరకాల పురపాలికలో సిబ్బంది ఇష్టారాజ్యం
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

03




పరకాల మున్సిపాలిటీలో ఇంటి దొంగలు బరితెగించారు. కార్యాలయంలోని విలువైన దస్త్రాలను మాయం చేయడం వివాదాస్పదం అవుతోంది. వారం రోజుల క్రితం కొన్ని ముఖ్యమైన ఇంటి పర్మిషన్ పత్రాలు కనిపించకపోవడం కలకలం రేపుతోంది. దస్త్రాల మాయం వెనుక మున్సిపాలిటీలో పనిచేసే రికార్డ్ సెక్షన్ అధికారితోపాటు జూనియర్ అసిస్టెంట్ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతనెల 28వ తేదీన పట్టణానికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్‌తోపాటు జూనియర్ అసిస్టెంట్.. రికార్డ్ సెక్షన్ అధికారిని బెదిరించి రికార్డులున్న గది తాళం తీసి నచ్చిన ఫైళ్లను తీసుకెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించిన మున్సిపల్ కమిషనర్ .. రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌కు మెమో జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. కాగా.. జూనియర్ అసిస్టెంట్‌పై గతంలోనూ పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేగాక రికార్డుల మాయం తంతు చాలా సంవత్సరాలుగా మున్సిపాలిటీలో కొనసాగుతూనే ఉందని పలువురు పేర్కొంటున్నారు. - అక్షరదర్బార్, పరకాల




సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు


సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న మురళీ నాయక్


సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న రేవూరి

# సన్నాల సంబురం

- రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ షురూ..
- ఉమ్మడి జిల్లాలో లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యేలు
- ఉదయం నుంచే దుకాణాల వద్ద లబ్ధిదారుల బారులు
- సర్కార్ నిర్ణయంపై సర్వత్రా హర్షం..
- పలుచోట్ల ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణలో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచే రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులుతీరారు. కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా హైదరాబాద్ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో పంపిణీ కొనసాగింది. ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ వేదికగా పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా, ఇంతకాలం దొడ్డు బియ్యంతో అవస్థలు పడిన ప్రజలు ఇవాళ రేషన్ షాపుల నుంచి సన్నబియ్యం తీసుకొని సంబురపడ్డారు. సర్కార్ నిర్ణయంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

### చరిత్రలో నిలిచిపోతుంది : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారన్నారు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

### అధికారులు పర్యవేక్షించాలి : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో ప్రారంభించారు. లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. అలాగే, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

### సన్నబియ్యం పథకం వరం : ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరమన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరన్నారు. గూడూరు మండలంలో 30,865 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించినట్లు తెలిపారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకమని అన్నారు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు లిపారు.


సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాయిని


కాంటా వేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

### ప్రతి పేదవారికి సన్నబియ్యం : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, గీసుగొండ, గీసుకొండ, దామెర, ఆత్మకూరు, నడికూడ పరకాల మండలాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక ఘట్టమని, ఏ ప్రభుత్వం వచ్చిన దీనిని మార్చే సాహసం చేయలేదని అన్నారు. పేద వర్గాలకు వరం అన్నారు. ప్రతినెలా ఇక నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆహార భద్రత చట్టం చేసిన తర్వాతనే బియ్యం పంపిణీ ప్రారంభమైందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని, పనికి ఆహార పథకం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అమలు చేశామన్నారు. గరీబ్ హటావో నినాదంతో ఇందిరాగాంధీ పాలనలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, విప్లవాత్మకమైన నిర్ణయాలు చేశారన్నారు.

## రేషన్ కార్డుంటే చాలు అప్లయ్ చేసుకోవచ్చు

### 'రాజీవ్ యువ వికాసం' నిబంధనల సడలింపు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డుతో దరఖాస్తు చేయవచ్చని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అప్లికేషన్లో భాగంగా కచ్చితంగా ఆదాయ ధ్రువపత్రం కావాలని మొన్నటి వరకు అడిగారు. దీంతో ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు రావడంతో ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో సర్వర్ బిజీగా మారింది. దీంతో ధ్రువ పత్రాల జారీ చాలా నెమ్మదిగా కొనసాగింది. ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తుదారులకు ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని గుర్తించిన సర్కారు, తెల్ల రేషన్‌కార్డుతో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు దరఖాస్తుల స్వీకరణ గడువును 14వ తేదీ వరకు పొడిగించింది. రేషన్ కార్డులు ఉన్నవారు దరఖాస్తులో నంబరు పొందుపరిస్తే సరిపోతుంది. లేనివారు మాత్రం తప్పకుండా ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు.



## ప్రజాసంక్షేమమే ధ్యేయం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్

అక్షర దర్బార్, పరకాల : ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాడి కల్పన ప్రతాపరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుర్రాల సాంబరెడ్డి, మలకపేట గుడి డైరెక్టర్ నిట్టె బాలరాజు, సీనియర్ నాయకులు నాగుల శ్రీనివాసరావు, కొడపాక ఐలయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి తలగంపరాజు, ఆవుల సుమన్, పాడి వివేక్ రెడ్డి, జుక్కజువ్వ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలు జరగొద్దు

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలంలో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రారంభించి, మాట్లాడారు. సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని డీలర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీల్ రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు




## తోట సోనికి ఎమ్మెల్యే నాయిని శుభాకాంక్షలు

అక్షరదర్బార్, హనుమకొండ : గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 203 ర్యాంకు, మల్టీ జోనల్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించిన తోట సోనికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తోట సోని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి, పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాదారణ పేద, మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికకావడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన వారిలో సోనితో పాటు కాంగ్రెస్ నాయకులు పులి రాజు, సోని తండ్రి తోట దామోదర్ తదితరులు ఉన్నారు.



## ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు..

అక్షర దర్బార్, పరకాల : హెచ్ సీయూ భూముల వేలం నిలిపివేయాలని పోరాటం చేస్తున్న ఎస్ఎ ఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్ ను పరకాల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.





# ముంద్రాతి సమ్మయ్యకు ఘన సన్మానం

అక్షరదర్బార్, హనుమకొండ: ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసర్ ముంద్రాతి సమ్మయ్యను వరంగల్ వాయిస్ యాజమాన్యం మంగళవారం ఘనంగా సన్మానించింది. శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు ఆయన చేసిన సేవలను స్లాగించారు. మూడున్నర దశాబ్దాలు విశిష్ట సేవలు అందించిన ఆయన 2025 మార్చి 31న ఒంగోలు జిల్లా పీఎఫ్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందారు. అందరితో చెలిమి చేస్తూనే.. ఉద్యోగపరంగా నిదానమే ప్రధానమంటూ ఆయన ముందుకెళ్లారు. పద్మశాలి ముద్దుబిడ్డగా పీఎఫ్ కార్యాలయంలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. మిగిలిన శేష జీవితం మధురాంతకం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, నెట్వర్క్ ఇంచార్జ్ సామల సూర్యప్రకాష్, డెస్క్ ఇంచార్జి గోలి రవి, హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సిద్దోజు రాకేష్, ముంద్రాతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో పేదలకు ప్రయోజనం

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వేముల రమేష్

అక్షర దర్బార్, శాయంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యం నిరుపేదలకు ఎంతో ప్రయోజనకంగా ఉంటుందని గంగిరేణి గూడెం గ్రామ అధ్యక్షుడు వేముల రమేష్ అన్నారు. గ్రామంలో మంగళవారం సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. రేషన్ కార్డు కలిగి ఉన్న అందరికీ ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రెడ్డి నాయక్, శిరీష పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్ ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని చౌళ్లపల్లి గ్రామంలో రాచర్ల రాజేష్ కు చెందిన మొక్కజొన్న చేనులో క్యాస్పియన్ సీడ్స్ CS-9090 వెరైటీపై క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. సీఎస్ 9090 వెరైటీ విల్టు, వైరస్ తెగుళ్లను, నీటి ఎద్దడిని సమర్థవంతంగా తట్టుకుంటుందని రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ సేల్స్ మేనేజర్ అదరసాని రాజేశ్వర్ రావు, సేల్స్ ట్రైనీ అనిల్ కుమార్, డీలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## చిట్యాలలో సన్నబియ్యం పంపిణీ షురూ



అక్షర దర్బార్ చిట్యాల : ప్రజా సంక్షేమమే కాంగ్రెస ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి స్థానిక ఎమ్మార్వో నల్లవెల్లి హేమ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముఖిరాల మధువంశీకృష్ణ దొడ్డి కిష్టయ్య చిలుకల రాయకొంరు కామెడీ రత్నాకర్ రెడ్డి బుర్ర శ్రీనివాస్ ఐరన్ షాప్ కొమురయ్య బుర్ర లక్ష్మణ్ గౌడ్ దబిట్ అనిల్ చిలిముల రాజమౌళి నల్లగొండ కుమార్ శివరామ కృష్ణ డీలర్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యమే ధ్యేయం

- దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగం



అక్షర దర్బార్, దుగ్గొండి : పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగం అన్నారు. మంగళవారం రేకంపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంద పాల్సన్ రూ.54,500 చెక్కును అందించారు. కార్యక్రమం లో గ్రామ ప్రెసిడెంట్ మాదారపు కన్నయ్య పొన్నం జనార్దన్ ప్రతాప్ రవి కోటి ప్రశాంత్ చిరంజీవి మలాల్ రావు సుమంత్ రవి, రాజేందర్ బిక్షపతి కిట్టి రవి కుమారస్వామి భగవాన్ రమల్లయ్య రజినీకాంత్ విజయ్ సునీల్ బిక్షపతి ప్రవీణ్ రగు అనిల్ మాహబ్ చిన్న జనార్ధన్ రాజేష్ కుమారస్వామి పవన్ సాంబయ్య రాజిరెడ్డి అశోక్ నాగులు రాజకుమార్ చంటి భాస్కర్ కోర్నెల్ విజయ్ శరత్ తదితరులు పాల్గొన్నారు

# తాడిచెర్ల ఓసీపీని సందర్శించిన జెన్కో సీఎండీ



అక్షర దర్బార్, మల్హర్ : తాడిచర్ల ఓసీపీని మంగళవారం జెన్ కో సీఎండీ సందీప్ సుల్తానియా సందర్శించారు. ఓసీపీలోని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి బొగ్గు తవ్వకాల్లో చేపడుతున్న రక్షణ చర్యలు, జాగ్రత్తలపై ఏఎమ్మార్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డేంజర్ జోన్లో ఉన్న ఇండ్ల పరిస్థితులపై ఓసీపీ డంపింగ్ యార్డు నుంచి వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలించారు. కాపురం నుంచి చెల్పూర్ వరకు కన్వేయర్ బెల్టు నిర్మాణంలో భాగంగా కొంపల్లి భూనిర్వాసితుల సమస్యలపై పరిశీలించారు.

# హెచ్ సీయూ భూముల వేలం ఆపాలి

## సిపిఎం డిమాండ్



అక్షర ధర్బార్, మహబూబాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములను ప్రభుత్వం వేలం వేయడాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ మంగళవారం నిరసన ధర్నాకు సిపిఎం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ.. 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసేందుకు కుట్రలు పన్నుతోందని, ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే దాడి చేసి కేసులు పెట్టడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రభుత్వం భూముల వేలాన్ని నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ పట్టణ కమిటీ సభ్యులు టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య హేమ నాయక్ విద్యార్థి సంఘం నాయకులు బానోతు సింహాద్రి నాయక్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కు సన్మానం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట పోలీస్ స్టేషన్ లో గత 5 సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్ కే. రంజిత్ కుమార్ ఇటీవల జరిగినటువంటి బదిలీలలో శాయంపేట నుండి బదిలీ కావడంతో మంగళవారం రోజున పరకాల రూరల్ సీ.ఐ. పి .రంజిత్ రావు , దామెర ఎస్సై కే. అశోక్ మరియు శాయంపేట పోలీసు సిబ్బంది బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్ రంజిత్ కుమార్ ను సన్మానించినారు.



# కర్నె రాధాకృష్ణకు డాక్టరేట్



అక్షర దర్బార్, శాయంపేట : తమిళనాడులోని నూరుల్ ఇస్లాం యూనివర్సిటీ నుండి కర్నె రాధాకృష్ణ డాక్టరేట్ పొందారు. యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ఎన్ ఎఫిషియంట్ విటువి అండ్ వీటుఐ కమ్యూనికేషన్ యూజింగ్ అడహాక్ నెట్వర్క్ ఫర్ ట్రాఫిక్ ఫోర్ క్యాస్టింగ్ అనే అనే అంశంపై పరిశోధన చేశారు. ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ టీకే శ్రీజ పర్యవేక్షణలో ఈ పరిశోధన కొనసాగింది. రాధాకృష్ణ రాసిన పదికి పైగా ఆర్టికల్స్ పలు జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్ ప్రచూరితమయ్యాయి. రాధాకృష్ణ ప్రస్తుతం హైదరాబాదులోని సిఎంఆర్ ఐటి కళాశాలలోని ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం రోడ్డు ట్రాఫిక్ వ్యవస్థకు అవసరమైన పరిశోధన చేసినందుకు గాను కర్నె రాధాకృష్ణకు అధ్యాపక బృందం మరియు బంధుమిత్రులు అభినందించారు.



# వైద్యం వికటించి శిశువు మృతి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : వైద్యం వికటించి శిశువు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. మండలంలోని శనిగపురం శివారు బట్టు తండాకు చెందిన బానోతు జయశ్రీకి పురిటి నొప్పులు రావడంతో ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చిన్నారి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో ఆగ్రహించిన బంధువులు మంగళవారం హాస్పటల్ ఎదురుగా రోడ్డుపై సేవాలాల్ సేన ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ వెంకన్న నాయక్, మోతిలాల్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లు, నర్సులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో మరో దారుణం

*** జర్మనీ యువతిపై కారు డ్రైవర్ లైంగిక దాడి**

*** పహాడీషరీఫ్ పీఎస్ పరిధిలో ఘటన**

*** పోలీసుల అదుపులో నిందితుడు**

అక్షరదర్బార్, హైదరాబాద్: నాగర్ కర్నూల్ జిల్లాలోని ఓ మహిళపై (30) జరిగిన సామూహిక అత్యాచార ఘటన మరువక ముందే హైదరాబాద్లో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. సోమవారం రాత్రి పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ జర్మనీ యువతి (25)పై కారు డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జర్మనీకి చెందిన ఓ యువతి జర్మనీలో తనతో పాటు చదువుకున్న హైదరాబాద్కు చెందిన తన స్నేహితుడిని కలిసేందుకు వారం క్రితం నగరానికి వచ్చింది. సోమవారం స్నేహితులతో కలిసి హైదరాబాద్లోని పలు ప్రాంతాలను సందర్శించారు.

### మామిడిపల్లి వద్ద ఘటన

సోమవారంరాత్రి సమయంలో తన స్నేహితులను డ్రాప్ చేసి ఎయిర్పోర్టుకు వెళ్తుండగా కారు డ్రైవర్ ఆమెను తన కారులో ఎక్కించుకున్నాడు. అదును చూసి మామిడిపల్లి వద్ద ఆ డ్రైవర్ యువతిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం మీర్పేట పోలీస్ స్టేషన్లో యువతి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం ఆమెను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రత్యేక బృందాలతో గాలించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మీర్పేట పోలీసులు ఈ కేసును పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. ఈ కేసులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# బాధితులకు అండగా 'సఖి'

అక్షర దర్బార్,శాయంపేట : బాధిత మహిళలకు సఖి కేంద్రం అండగా ఉంటుందని సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం హనుమకొండ వీవో కమ్యూనిటీ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి ముఖ్య ఉద్దేశాలు, అందించిన సేవలను తెలియజేయుటకు సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి, కేస్ వర్కర్ అనూష పాల్గొని అవగాహన కల్పంచారు. సఖి సెంటర్ అందిస్తున్న ఐదు రకాల సేవలపై అవగాహన కల్పించారు. చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని, మహిళలపై గృహ హింస, లైంగిక వేధింపులు, పనిచేసేచోట వేధింపులు, అత్యాచారాలు వంటి వాటి నుంచి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తారని, సమస్య వచ్చినప్పుడు 181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ పొందవచ్చని తెలిపారు. అదేవిధంగ 08702452112, 7382983088 నెంబర్లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించబడుతుంది తెలిపారు. సదస్సులో సీసీ ప్రభాకర్, వీవోఏ విజయ, ఎస్ హెచ్ జీ గ్రూప్ లీడర్స్, మెంబర్స్ పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో

# ఇంటి దొంగలు !

- **కార్యాలయంలోని దస్త్రాలు మాయం**
- **ఇప్పటికే ఇద్దరిపై శాఖాపరమైన చర్యలు**
- **మాజీ కౌన్సిలర్పై క్రిమినల్ కేసుకు రంగం సిద్ధం**
- **పరకాల పురపాలికలో సిబ్బంది ఇష్టారాజ్యం**
- **అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు**

అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీలో ఇంటి దొంగలు బరితెగించారు. కార్యాలయంలోని విలువైన దస్త్రాలను మాయం చేయడం వివాదాస్పదం అవుతోంది. వారం రోజుల క్రితం కొన్ని ముఖ్యమైన ఇంటి పర్మిషన్ పత్రాలు కనిపించకపోవడం కలకలం రేపుతోంది. దస్త్రాల మాయం వెనుక మున్సిపాలిటీలో పనిచేసే రికార్డ్ సెక్షన్ అధికారితోపాటు జూనియర్ అసిస్టెంట్ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతనెల 28వ తేదీన పట్టణానికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్తోపాటు జూనియర్ అసిస్టెంట్.. రికార్డ్ సెక్షన్ అధికారిని బెదిరించి రికార్డులున్న గది తాళం తీసి నచ్చిన ఫైళ్లను తీసుకెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని సీరియస్గా పరిగణించిన మున్సిపల్ కమిషనర్ .. రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్కు మెమో జారీ చేయడం హాట్ టాపిక్గా మారింది. కాగా.. జూనియర్ అసిస్టెంట్పై గతంలోనూ పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేగాక రికార్డుల మాయం తంతు చాలా సంవత్సరాలుగా మున్సిపాలిటీలో కొనసాగుతూనే ఉందని పలువురు పేర్కొంటున్నారు.

### ఆ ముగ్గురిపై కేసులు..

పరకాల మున్సిపాలిటీలో తరుచూ కమిషనర్ల బదిలీలు, ప్రణాళికల కొరత కారణంగా పట్టణ అభివృద్ధి కుంటుపడుతోందని ఇప్పటికే ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈక్రమంలోనే కార్యాలయం నుంచి రికార్డులు మాయమవడం మున్సిపాలిటీలో అధికారుల పనితీరుకు అద్దంపడుతోంది. సిబ్బంది పనితీరుపైనా వారి అజమాయిషీ కరువైందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే రికార్డులు మాయం చేసిన నిందితులపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు మున్సిపాలిటీ సిద్ధమైనట్లు సమాచారం. రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తోపాటు మాజీ కౌన్సిలర్పై కేసులు పెట్టేందుకు ఆర్డీఎంఏతోపాటు మున్సిపాలిటీ సిద్ధమైనట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఇదే విషయాన్ని తెలుసుకునేందుకు ఫోన్లో పరకాల మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లును ఫోన్లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.



నెక్కొండలో బియ్యం పంపిణీ చేస్తున్న రంజిత్ రెడ్డి



నర్సంపేటలో బియ్యం పంపిణీ చేస్తున్న రామానంద్

# పేదవాడి కడుపు నింపడమే లక్ష్యం

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**

అక్షర దర్బార్/నెక్కొండ, నర్సంపేట : రాష్ట్రంలోని ప్రతి పేదోడి కడుపు నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని 23వ వార్డులో, నెక్కొండలో వారు ప్రారంభించి, మాట్లాడారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడం జరుగుతుందదన్నారు. కార్యక్రమంలో ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వార్డు ఇంచార్జ్ మాదాసి రవి కుమార్, వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, 16వ వార్డ్ ఇంచార్జ్ భాణాల శ్రీనివాస్ బైరగొని రవి, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, కోమటి సరోజన, సంగెపు తేజ, పెద్దపెల్లి కేదారి, వేముల జంపయ్య, సృజన, ప్రభుదాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి, తహసీల్దార్ రాజ్ కుమార్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ ఈదునూరి సాయికృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ చంద్రగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోక అనిల్ తమ్మిశెట్టి సాంబయ్య భక్తి నరేష్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, చిట్యాల : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి తిరుమలాపూర్ గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. తిరుమలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రవి అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా జిల్లా పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి గ్రామంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రవి గ్రామ సీనియర్ నాయకులు గోపగాని శివకృష్ణ, కంచర్ల రాంబాబు, నర్రా శివరామకృష్ణ, బొంపల్లి కిషన్ ,కంచర్ల కిట్టయ్య, కొర్రి రాజు ఎళగొండ శ్రీకాంత్, కలవేణి ప్రవీణ్,చెన్న నిశాంత్, నాగిరెడ్డి శంకర్, కొర్రి అశోక్, గద్దల భద్రయ్య, గద్దల తిరుపతి, నీలేష్ పాల్గొన్నారు.






# మానుకోటలో దారుణ హత్య

**గొడ్డలితో నరికి చంపిన దుండగులు**

**భజన తండా శివారులో ఘటన**

**మృతుడు దంతాలపల్లిలో హెల్త్ సూపర్ వైజర్**

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని భజన తండా శివారులో పార్థసారథి (42) అనే వ్యక్తిని దుండగులు గొడ్డలితో నరికి చంపారు. పార్థసారథి దంతాలపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో హెల్త్ సూపర్ వైజర్ పని చేస్తున్నాడు. ఆయన స్వస్థలం భద్రాచలం. మంగళవారం ఇంటి నుంచి దంతాలపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు డ్యూటీకి వెళ్తుండగా.. దారికాచి హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్తో విచారణ చేపట్టారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



# పరీక్షలు లేకుండానే

# పాస్..!

## సన్నబియ్యం పథకానికి కొందరు అధికారుల తూట్లు

- నాణ్యత ప్రమాణాలు లేవని నిడికొండ గోదాంలో 20 ఏసీకేలు రిజెక్ట్
- ఏనుమాముల, వరంగల్ జిల్లాలోని ఇతర గోదాంలలో అవే సన్నబియ్యం యాక్సెప్ట్
- ఎలాంటి పరీక్షలు చేయకుండానే అనుమతులు
- భూపాలపల్లి, వరంగల్ సివిల్ సప్లయ్ అధికారుల మాయాజాలం
- రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు చేరిన నాణ్యతలేని సన్నబియ్యం
- ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారుల విచారణ !
- పలు గ్రామాల్లో లబ్ధిదారుల అసంతృప్తి..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలన్న సర్కార్ సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారు కొందరు రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం లక్ష్యాన్ని నీరు గారుస్తున్నారు. ఫలితంగా కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం చేరడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఓ జిల్లా అధికారులు రిజెక్ట్ చేసిన సన్న బియ్యాన్ని మరో జిల్లాకు చెందిన పౌర సరఫరాల సంస్థకు చెందిన గోదాంలో యాక్సెప్ట్ చేయడం విమర్శలకు తావిస్తోంది. భూపాలపల్లి జిల్లాతోపాటు వరంగల్ జిల్లాలో రైస్ మిల్లర్ల మాయాజాలానికి కొందరు పౌర సరఫరాలశాఖ అధికారుల చేతివాటం తోడవడంతో ఏకంగా 20 ఏసీకేల నాణ్యతలేని సన్న బియ్యం ఆయా జిల్లాల్లోని కార్డుదారులకు చేరడం కలకలంరేపుతోంది. ఈ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

### అసలేం జరిగింది..

ఉగాది కానుకగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టింది. సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈక్రమంలోనే సన్న వడ్లు ఎక్కువ పండిన జిల్లాల్లోని రైస్‌మిల్లర్ల నుంచి సన్న బియ్యాన్ని తక్కువ పండిన ఇతర జిల్లాలకు సీఎంఆర్ కింద సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్ల ◌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ప్రజల అవసరాలకు మించి సన్న బియ్యం ఉండటంతో వాటిని హైదరాబాద్ జిల్లాకు చేర్చాలని నిర్ణయించింది. ఈమేరకు నాణ్యతా ప్రమాణాలను పరీక్షించిన తర్వాతే రైస్ మిల్లర్ల నుంచి సేకరించాలని సివిల్ సప్లై అధికారులను తేల్చిచెప్పింది. హైదరాబాద్ జిల్లాకు చెందిన సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడికొండ వద్ద గోదాంలో పరీక్షలు నిర్వహించి సన్నబియ్యం సేకరిస్తున్నారు. ఈ క్రమంలోనే భూపాలపల్లి జిల్లాలోని ఓ మైదాన గ్రామానికి చెందిన బాయిల్డ్ రైస్ మిల్లర్ యజమాని డెలివరీ చేసేందుకు పంపిన 5 ఏసీకేల (1450 క్వింటాళ్లు) ధాన్యాన్ని నడిగొండ వద్ద విధులు నిర్వహిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారి రిజెక్ట్ చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని తిప్పి పంపారు.

### పరీక్షలు లేకుండానే ..

అయితే.. హైదరాబాద్ క్వాలిటీ కంట్రోల్ అధికారి రిజెక్ట్ చేసిన ధాన్యాన్ని వరంగల్ ఏనుమాములలోని భూపాలపల్లి జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ నిర్వహిస్తున్న గోదాం వద్ద ఆ జిల్లా అధికారులు యాక్సెప్ట్ చేశారు. అంతేగాక అదే క్వాలిటీతో ఉన్న మరో 5 ఏసీకేల బియ్యాన్ని కూడా ఓకే చేశారు. కాసులకు కక్కుర్తిపడి ఎలాంటి పరీక్షలు చేయకుండానే బాయిల్డ్ రైస్ మిల్లర్ యజమాని పంపిన మొత్తం 10 ఏసీకేల బియ్యాన్ని అనుమతించారు. ఇదిలా ఉంటే భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్‌లోని ఇంకో బాయిల్డ్ రైస్ మిల్లర్ డెలివరీకి పంపిన 2 ఏసీకే (580 క్వింటాళ్లు) నిడికొండలో రిజెక్ట్ చేయగా.. వరంగల్‌లోని భూపాలపల్లి జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ నిర్వహిస్తున్న గోదాం అధికారులు పాస్ చేశారు. ఇక తాజాగా.. వరంగల్ జిల్లాకు చెందిన రైస్‌మిల్లర్లు 8 ఏసీకేల బియ్యం కూడా నిడికొండలో రిజెక్ట్ కాగా.. అదే జిల్లాలోని ఓ గోదాంలోని అధికారులు అనుమతించడం గమనార్హం. ఈక్రమంలోనే గోదాంల నుంచి రేషన్‌షాపులకు అక్కడి ఉంచి కార్డుదారులకు ఈ నాణ్యత లేని సన్నబియ్యం చేరాయి. దీంతో కొన్ని గ్రామాల్లో సన్నబియ్యం బాగా లేవని కార్డుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# రేపు రేణుక అంత్యక్రియలు..

- ఛత్తీస్ గఢ్ లో మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి..
- కన్నీటి వీడ్కోలు పలికేందుకు సిద్ధమైన కడవెండి

అక్షరదర్బార్, వరంగల్: ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లో మరణించిన దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు గుమ్మడవెల్లి రేణుక, అలియాస్ చైతు, అలియాస్ సరస్వతి అంత్యక్రియలు రేపు స్వగ్రామం జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడవెండిలో నిర్వహించనున్నారు. ఈమేరకు ఇవాళ దంతవాడ జిల్లాలో రేణుక మృతదేహానికి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి డెడ్ బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో ప్రత్యేక వాహనంలో రేణుక పార్థివదేహంతో కడవెండికి బయలుదేరారు. ఇవాళ అర్ధ రాత్రికి చేరుకోనున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈమేరకు బుధవారం ఉదయం దివంగత మావోయిస్టు అగ్రనేతకు కన్నీటి వీడ్కోలు పలికేందుకు కడవెండి ఎదురు చూస్తోంది. అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి పాలన

**- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు**



అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే ఎంచుకుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు ఆరోపించారు. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసుల అమానుష దాడిని ఆయన ఖండించారు. భూముల రక్షణ కోసం విద్యార్థులు ఉద్యమిస్తుంటే వారిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పది సంవత్సరాలు నైజాం నిరంకుశ నవాబుగా పాలించిన కేసీఆర్ ప్రభుత్వం వరంగల్,కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో రైతులు తమ భూములను కాపాడుకోవడానికి ఆందోళన చేస్తే  చిత్రహింసలు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపితే నాడు కాంగ్రెస్ నాయకులు ఖండించారు. రైతుల పోరాటానికి మద్దతు తెలిపారు. నేడు మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లగచర్ల రైతులు, హెచ్ సీయు విద్యార్థులపై నిర్బంధాన్ని,  అణచివేతను ప్రయోగిస్తున్నదని ఆయన విమర్శించారు.

# బెట్టింగ్ యాప్ లపై అప్రమత్తంగా ఉండాలి

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షరదర్బార్, భూపాలపల్లి: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న  భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వాహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. అంతేగాక బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని ఆయన సూచించారు.  జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్  అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.



# హెచ్ సీయూ భూములు కాపాడండి

**-రాజ్యసభలో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్**

అక్షర దర్బార్, ఢిల్లీ : హెచ్ సీయూ భూములను కాపాడాలని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ కోరారు. కంచెగచ్చిగౌలిలోని 400 ఎకరాలను అమ్మే ప్రక్రియను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. మంగళవారం రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల విద్య, పరిశోధనల కోసం 1974లో ఈ భూమిని కేటాయించారని గుర్తు చేశారు. భూమిని కాపాడేందుకు విద్యార్థులు పోరాడుతున్నారని, స్టూడెంట్స్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలోనూ గచ్చిబౌలి స్టేడియం, సెంట్రల్ బస్ డిపో, పవర్ స్టేషన్, షూటింగ్ రేంజ్ వంటిప్రాజెక్టుల కోసం వర్సిటీ భూములను తీసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భూమిని అమ్మే ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915